| తీతుకు వ్రాసిన పత్రిక | | The Book of Titus |
|---|---|---|
| తీతుకు వ్రాసిన పత్రిక 1వ అధ్యాయము | | Titus 1 |
| దేవుడు ఏర్పరచుకొనినవారి విశ్వాసము నిమిత్తమును, నిత్యజీవమునుగూర్చిననిరీక్షణతో కూడిన భక్తికి ఆధారమగు సత్యవిషయమైన అనుభవజ్ఞానము నిమిత్తమును, దేవుని | 1 | Paul, a servant of God, and an apostle of Jesus Christ, according to the faith of God's elect, and the acknowledging of the truth which is after godliness; |
| దాసుడును యేసుక్రీస్తు అపొస్తలుడునైన పౌలు, మన అందరి విశ్వాస విషయములో నా నిజమైన కుమారుడగు తీతుకు శుభమని చెప్పి వ్రాయునది. | 2 | In hope of eternal life, which God, that cannot lie, promised before the **world** began; |
| ఆ నిత్యజీవమును అబద్ధమాడనేరని దేవుడు అనాది కాలమందే వాగ్దానము చేసెను గాని,ఇప్పుడు మన రక్షకుడైన దేవుని ఆజ్ఞప్రకారము నాకు అప్పగింపబడిన సువార్త ప్రకటన వలన తన వాక్యమును యుక్తకాలముల యందు బయలుపరచెను. | 3 | But hath in due times manifested his word through preaching, which is committed unto me according to the commandment of God our Saviour; |
| తండ్రియైన దేవునినుండియు మన రక్షకుడైన క్రీస్తుయేసు నుండియు కృపయు కనికరమును సమాధానమును నీకు కలుగునుగాక. | 4 | To Titus, mine own son after the common faith: Grace, mercy, and peace, from God the Father and the Lord Jesus Christ our Saviour. |
| నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగాఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించునిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని. | 5 | For this cause left I thee in Crete, that thou shouldest set in **order** the things that are wanting, and ordain elders in every city, as I had appointed thee:1st Cor 11:34 |
| ఎవడైనను నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, దుర్వ్యాపార విషయమునేరము మోపబడనివారై అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలు గలవాడునై యున్నయెడల అట్టివానిని పెద్దగా నియమింప వచ్చును. | 6 | If any be blameless, the husband of one wife, having faithful children not accused of riot or unruly. |
| ఎందుకనగా, అధ్యక్షుడు దేవుని గృహనిర్వాహకునివలె నిందా రహితుడై యుండవలెను.అతడుస్వేచ్ఛాపరుడును,ముక్కోపియు, మద్యపానియు,కొట్టువాడును,దుర్లాభముఅపేక్షించువాడును కాక, | 7 | For a bishop must be blameless, as the steward of God; not selfwilled, not soon angry, not given to wine, no striker, not given to filthy lucre; |
| అతిథిప్రియుడును, సజ్జన ప్రియుడును స్వస్థబుద్ధి గల వాడును, నీతిమంతుడును, పవిత్రుడును, ఆశానిగ్రహము గలవాడునై యుండి, | 8 | But a lover of hospitality, a lover of good men, sober, just, holy, temperate; |
| తాను హితబోధవిషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడువారి మాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లు, ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను. | 9 | Holding fast the faithful word as he hath been taught, that he may be able by sound doctrine both to exhort and to convince the gainsayers. |
| అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరు బోతులును మోసపుచ్చువారునై యున్నారు. | 10 | For there are many unruly and vain talkers and deceivers, specially they of the circumcision: |
| వారి నోళ్లు మూయింపవలెను. అట్టివారు ఉపదేశింపకూడని వాటిని దుర్లాభము కొరకు ఉపదేశించుచు, కుటుంబములకు కుటుంబములనే పాడుచేయు చున్నారు. | 11 | Whose mouths must be stopped, who **subvert** whole houses, teaching things which they ought not, for filthy lucre's sake.Ezek 22:25, Matt 23:14, Mark 12:40, Luke 20:47, 2nd Tim 3:6 |
| వారిలో ఒకడు, అనగా వారి సొంత ప్రవక్తలలో ఒకడు ఇట్లనెను-క్రేతీయులుఎల్లప్పుడుఅబద్ధికులును, దుష్టమృగములును, సోమరులగు తిండిపోతులునై యున్నారు. | 12 | One of themselves, even a prophet of their own, said, The Cretians are alway liars, evil beasts, slow bellies. |
| ఈ సాక్ష్యము నిజమే. ఈ హేతువుచేత వారు యూదుల | 13 | This witness is true. Wherefore rebuke them sharply, that they may be sound in the faith; |
| కల్పనాకథలను, సత్యమునుండి తొలగిపోవునట్టి మనుష్యుల కట్టడలను లక్ష్యపెట్టక, విశ్వాసవిషయమున స్వస్థులగు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము. | 14 | Not giving heed to Jewish fables, and commandments of men, that turn from the truth. |

| | | |
|---|---|---|
| పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు వారి మనస్సును వారిమనస్సాక్షియు అపవిత్రపరచబడి యున్నవి. | **15** | Unto the pure all things are pure: but unto them that are defiled and unbelieving is nothing pure; but even their mind and conscience is defiled. |
| దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునైయుండి తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. | **16** | They profess that they know God; but in works they deny him, being abominable, and disobedient, and unto every good work reprobate. |